నమస్తే తెలంగాణ
# జగిత్యాల
5 | కరీంనగర్, మంగళవారం 17 సెప్టెంబర్ 2024 | JAGTIAL

కరీంనగర్‌లో వినాయకుల శోభాయాత్ర

కరీంనగర్‌లో టవర్ సర్కిల్ ఏరియాలో వినాయకుల శోభాయాత్ర

# బైబై గణేశా

## గణనాథుడికి ఘన వీడ్కోలు

- అంబరాన్నంటిన నిమజ్జన వేడుకలు
- ఊరూరా శోభాయాత్రలు
- దారిపొడవునా నీరా'జనం'
- మార్మోగిన 'జై బోలో గణేశ్ మహారాజ్‌కీ..' నినాదాలు
- నేడు జగిత్యాల, సిరిసిల్లలో వీడ్కోలు

''జై బోలో గణేశ్ మహారాజ్ కీ'' ''గణపతి బప్పా మోరియా..'' ''జైజై వినాయకా'' నినాదాలు.. డప్పు చప్పుళ్ల హోరు.. అతివల కోలాటాలు.. యువతీయువకుల నృత్యాలు.. చిన్నారుల కేరింతల మధ్యన గణనాథుడికి ఘనవీడ్కోలు పలికారు. నవరాత్రులు ఘనమైన పూజలందుకున్న గణేశుడిని, సోమవారం విద్యుద్దీపాలతో అలంకరించిన వాహనాల్లో ఉంచి కన్నుల పండువగా శోభాయాత్రలు తీశారు. దారిపొడవునా జనం నీరాజనం పట్టగా, చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేశారు. 'పోయిరా గణపయ్యా పోయిరా' అంటూ సాగనంపారు. నేడు జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలో వీడ్కోలు పలుకనున్నారు.

కరీంనగర్ కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 16 : వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆఖరి రోజైన సోమవారం ఉదయం నుంచే మండపాల వద్ద ఉద్వాసన పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆయా ఉత్సవ కమిటీల సారథ్యంలో వాహనాలను విద్యుద్దీపాలతో, రంగురంగుల పూలతో సుందరంగా అలంకరించి గణేశ్ విగ్రహాలను నిలిపారు. డప్పు చప్పుళ్ల హోరు, యువతీయువకుల నృత్యాలు, మహిళల కోలాటాలు, పిల్లల కేరింతల నడుమ నిమజ్జన యాత్రలను కొనసాగించారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన ప్రతిమలను టవర్ సర్కిల్, రాంనగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నిమజ్జనోత్సవ వేదికల ద్వారా పూజలు జరిపి మానకొండూర్, కొత్తపల్లి, చింతకుంట జలాశయాల్లో నిమజ్జనం చేశారు. కాగా, కరీంనగర్‌లోని ఒకటో నంబర్ గణనాథుడికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మేయర్ వై సునీల్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టవర్ వద్దకు చేరుకుని వీహెచ్‌పీ నాయకులతో కలిసి పూజలు చేశారు. ఇక్కడ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్, కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ అభిషేక్ మహంతి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మానకొండూర్‌లో నిమజ్జనం

కరీంనగర్‌లో యువతుల కేరింత

కరీంనగర్‌లో శోభాయాత్రగా భక్తులు

పెద్దపల్లిలో వినాయకుడి శోభాయాత్ర

మారుతీనగర్ : మెట్‌పల్లిలో

ఫర్టిలైజర్‌సిటీ : గోదావరి వద్ద వినాయకుడి విగ్రహంతో చిన్నారులు | కరీంనగర్ టవర్ సర్కిల్‌లో చిన్నారుల ప్రదర్శన | నిమజ్జనం అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి | జగిత్యాలలో నిమజ్జనం చేస్తున్న భక్తులు | కొత్తపల్లిలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, నాయకులు

వేములవాడ టౌన్ : వేడుకల్లో విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ

వేడుకల్లో బీఆర్ఎస్ నాయకుడు చలిమెడ లక్ష్మీనరసింహారావు

పెద్దపల్లి కమాన్: మినీట్యాంక్ బండ్‌లో నిమజ్జనం చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లిలో సీపీ శ్రీనివాస్, పోలీస్ అధికారులు

జగిత్యాల టవర్ వద్ద వినాయకుల శోభాయాత్ర

# అల్పాహారంలో లక్కపురుగులు

- జగిత్యాల ఎంసీహెచ్‌లో దారుణం
- పేషెంట్ల ఆగ్రహం

అటుకుల్లో వచ్చిన లక్క పరుగులను చూపిస్తున్న రోగులు

జగిత్యాల, సెప్టెంబర్ 16: రోగులకు అల్పాహారం కింద అందించిన అటుకుల్లో లక్క పురుగులు రావడం కలకలం జగిత్యాల ఎంసీహెచ్‌లో రేపింది. రోగులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని మాతాశిశు కేంద్రంలో ఇన్‌పేషంట్లు, వారి సహాయకులకు రోజూ పాలు, బ్రెడ్, అల్పాహారంతోపాటు మధ్యాహ్నం భోజనం అందిస్తారు. అయితే సోమవారం ఉదయం లక్క పురుగులున్న అటుకులు పెట్టడంతో రోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మరీ ఇంత అధ్వానమా..? ఇదేట్లా..? తింటం' అని మండిపడ్డారు. నాలుగు రోజులుగా నాసిరకం అల్పాహారం, ఉడికీ ఉడకని అన్నం అందిస్తున్నారని, తినలేకపోతున్నామని, ఒక వేళ తింటే వాంతులు, విరేచనాలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన అల్పాహారం, అన్నం అందించాలని ఇటీవల దవాఖాన సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేసినా, సదరు కాంట్రాక్టరు పట్టించుకోవడం లేదని వాపోయారు. పైగా సోమవారం పురుగుల టిఫిన్ పెట్టాడని, రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని..? మీడియాకు సమాచారం అందించారు. ఈ విషయమై సదరు కాంట్రాక్టరుకు 'నమస్తే తెలంగాణ' ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు.

### ఇంత అధ్వానమా.. ఎలా తింటం?

ఆరోగ్యం బాగాలేకపోతే నాలుగు రోజుల కింద ఎంసీహెచ్‌కు వచ్చిన. ఇక్కడ పెట్టే అల్పాహారం, అన్నం మంచిగ ఉంట లేదు. ఈ రోజు పొద్దున పెట్టిన అటుకులు తినరాకుండా ఉన్నాయి. లక్క పురుగులు పారుతున్నాయి. మరీ ఇంత అధ్వానమా..? పాణం బాగ లేక దవాఖానకు వత్తే మళ్లీ పాణం తీసే పనులు చేస్తున్నరు.

- వెంకటమ్మ, రోగి

### పురుగుల అల్పాహారం పెట్టిన్రు

మా పాపకు జ్వరం వచ్చింది. వారం రోజుల కింద జగిత్యాల దవాఖానకు వచ్చినం. ఇప్పటికీ జ్వరం తగ్గలేదు. ఇక్కడ రోగులకు అందించే అల్పాహారం, భోజనం మంచిగ ఉంటలేదు. ఇయ్యాళ ఉదయం పెట్టిన అటుకుల్లో లక్క పురుగులున్నాయి. ఎట్ల తింటం. ఇదేందని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకుంటలేరు.

- రజిత, రోగి తల్లి


కరీంనగర్‌లో ₹2,26లక్షలకు దక్కించుకున్న లడ్డూతో లక్ష్మీకల్పన

## లడ్డూ @ ₹2.26 లక్షలు

వినాయక లడ్డూలంటే భక్తులకు సెంటిమెంట్. అందుకే వేలంలో లడ్డూలను దక్కించుకునేందుకు పోటీ ఉంటుంది. ఎప్పటిలాగే ఈ సారి గణపతి మండపాల మండపాల లడ్డూలకు ఈ సారి భారీ డిమాండ్ కనిపించింది. కరీంనగర్‌లో ప్రతి సంవత్సరం ₹లక్ష వరకే ఉండే ఈ వేలం, ఈసారి ఏకంగా రెండు లక్షలు దాటింది. లక్ష్మీనగర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణాథుడి వద్ద లడ్డూను పాకంటి లక్ష్మీకల్పన-తిరుపతి దంపతులు ₹2.26 లక్షలకు దక్కించుకున్నారు. అలాగే, రాంనగర్ ఛాలెంజ్ యూత్ ఆధ్వర్యంలో 51 కిలోల లడ్డూను వేల్పుకొండ రాజ్‌కుమార్ ₹1,25,016కు చేజిక్కించుకున్నారు. విద్యానగర్ విజయదుర్గా కాలనీలో సంజు అశోక్ ₹1.25 లక్షలకు, కోతిరాంపూర్‌లో కొరివి కిషన్ ₹50 వేలకు దక్కించుకున్నారు. జగిత్యాలలో వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అంబారిపేటకు చెందిన అన్నమనేని సంతోష్ రావు, అజిత ₹1,77,300కు లడ్డును తీసుకున్నారు. అలాగే లక్ష్మీ గణేశ్ మందిరంలో గణపతి లడ్డూ ₹1,34,116కు లవంగ రంజిత్ దక్కించుకున్నారు.

# కాంగ్రెస్ రాజకీయ డ్రామాలు

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 16: కాంగ్రెస్ రాజకీయ డ్రామాలు ఆడుతున్నదని, రాష్ట్ర సచివాలయం వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అందుకు నిదర్శనమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. సోమవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీలను డైవర్ట్ చేస్తున్నదని, ఇందులో ఎన్ని అమలయ్యాయి? ఎంత మంది లబ్ధి పొందారు? ఎన్ని నిధులు ఖర్చు చేశారు? అనే అంశంపై దమ్ముంటే శ్వేత పత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. చేతనైతే గ్యారంటీలపై ప్రజల్లో చర్చ పెట్టాలే తప్ప విగ్రహాలొల్లి సిగ్గు చేటని మండిపడ్డారు.తెలంగాణ ప్రజా పాలన దేనికోసమని, ఎవరికి భయపడి 'తెలంగాణ విమోచన దినోత్సవం' పేరుతో అధికారికంగా ఉత్సవాలు ఎందుకు నిర్వహించడం లేదని, పేరు మార్చి తెలంగాణ చరిత్రనే కనుమరుగు చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిజాంపై పోరాడి ప్రాణాలర్పించిన వారి త్యాగాలను అవమానిస్తున్నారని, అందుకే తాను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. భగవాన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

కరీంనగర్ టవర్‌సర్కిల్‌లో గణనాథుని వద్ద పూజలు చేస్తున్న బండి సంజయ్, కలెక్టర్ పమేలా సత్పతి, మేయర్ సునీల్‌రావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్

ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్న కరీంనగర్ జిల్లా జట్టు క్రీడాకారులు

## రాష్ట్రస్థాయి యోగా చాంపియన్స్‌గా కరీంనగర్ జిల్లా జట్టు

కొత్తపల్లి, సెప్టెంబర్ 16 : రాష్ట్రస్థాయి యోగా చాంపియన్స్‌గా కరీంనగర్ జిల్లా జట్టు క్రీడాకారులు నిలిచారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో ఈనెల 14, 15 వరకు జరిగిన 11వ రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో అద్భుత ప్రతిభ చూపి, మొదటిస్థానంలో నిలిచి ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న జిల్లా క్రీడాకారులు 7 బంగారు పతకాలు 4 రజత పతకాలు, 4 కాంస్య పతకాలు సాధించారు. అలాగే 16 మంది క్రీడాకారులు అక్టోబర్‌లో జరిగే జాతీయస్థాయి యోగాసన పోటీలకు ఎంపికైనట్లు జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సర్దార్ రవీందర్‌సింగ్, నాగిరెడ్డి సిద్ధారెడ్డి పేర్కొన్నారు.